RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 10 శనివారం సంపుటి : 28 సంచిక : 191




2 లో

## ప్రపంచ ఆదివాసీ వేడుకలను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

# దూపాడు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం




అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండలంలోని దూపాడు గ్రామం వద్ద రెండు కార్లు, టాటా ఏసీ వ్యాన్ ఢీ కొన్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.మూడు వాహనాల్లో ప్రయాణిస్తున్న వ్యక్తులకి ఈ ప్రమాదం లో తీవ్ర గాయాలు అయ్యాయి.అనంతపురం – గుంటూరు జాతీయ రహదారి పై ఈ ప్రమాదం చోటుచేసుకుంది.టాటా ఏసీ వ్యాన్ వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో రెండు కార్లు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యాయి.విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కుందూరు



అగ్ని న్యూస్,కంభం: మండలంలోని లింగోజిపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రావూరి వెంకటరాజు కుమార్తె వివాహ వేడుకల్లో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కుందూరు నాగార్జున రెడ్డి హాజరై నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున రెడ్డితో పాటు కంభం మండల వైసీపీ నాయకులు చేగిరెడ్డి ఓబుల్ రెడ్డి, కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గుర్రపుశాలలో నీటి దాహం తీర్చిన మాజీ సర్పంచ్ దానియేలు

### టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు తన సొంత నిధులు రూ.1.20 లక్షలతో బోర్ బిగించిన మాజీ సర్పంచ్





అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: మండలంలో గుర్రపుశాల ఎస్సీ కాలనీలో గత రెండు నెలల నుంచి త్రీవమైన నీటి ఎద్దడితో ప్రజలు అల్లాడిపోతున్నారు. నీటి సమస్యపై ఎంతోమంది అధికారులకు, ఎమ్మెల్యేకి, గ్రామ సర్పంచికి మొరపెట్టుకున్నా స్పందన కరువైంది.నీటి సమస్యను టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముండ్ల దానియేలు తన సొంత నిధులు రూ. 1.20 లక్షలతో బోర్ బిగించి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమఃలో తెలుగు దేశం పార్టీ నాయకులు మామిళ్ళ యేసయ్య, మామిళ్ళ ఏలియా, ముండ్ల కోటయ్య, పల్లె మహేష్ బాబు, చేదులపల్లి ఏలియా, మామిళ్ల జెమిస, ముండ్ల వెంకటెష్, ముండ్ల ప్రభుదాస్, మామిళ్ళ దేవ సహాయం, సీనియర్ నాయకుడు మామిళ్ళ ఏసు దానం, టిడిపి యువ నాయకుడు మామిళ్ళ ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను సన్మానించి న బీజేపీ నేతలు




అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు పోలీస్ స్టేషన్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న వై వి సోమయ్య గుంటూరు లాల పేట కు బదిలీ అయ్యారు. బదిలీ పై వెళుతున్న ఆయనను గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో సన్మానించారు.సోమయ్య గిద్దలూరు అర్బన్ సీఐ గా సమర్ధవంతంగా విధులు నిర్వహించి

2 లో

## ప్రపంచ ఆదివాసీ వేడుకలను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, ఒంగోలు: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ అన్సారియతో కలసి ప్రపంచ ఆదివాసి వేడుకలు ఒంగోలులోనికలెక్టర్ కార్యాలయం ప్రకాశం భవన్ లో ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఆదివాసీల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం లో ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు తదనంతరం మార్కాపురం నియోజకవర్గ ప్రజా సమస్యలపై కలెక్టర్ కు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వివరించారు.

## అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను సన్మానించి న బీజేపీ నేతలు

మొదటి పేజి తరువాయి

ప్రజల తో ఫ్రెండ్లీ పోలీస్ కు కొత్త భాష్యం చెప్పారు.అంతే కాకుండా శాంతి భద్రతలకుప్రజలకు భరోసా కల్పించారని పట్టణ అధ్యక్షులు అభినందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, జిల్లా బి సి ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,జిల్లా కార్య వర్గ సభ్యులు ము ప్పా రీ శ్రీనివాసులు,పట్టణ ఉపాధ్యక్షులు ఏం వి రమణ, పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,రూరల్ మండల అధ్యక్షులు కె తిరుపాల్ రెడ్డి, రాచర్ల మండలం అధ్యక్షులు మీనగ రాజా గోపాల్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,బీజేపీ నాయకులు రమేష్ పాల్గొన్నారు.

## మురారిపల్లి ఎంపీపీ స్కూల్ విద్యా కమీటీ చైర్మెన్ గా సంద్రపాటి బాబు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: మండలంలోని మురారిపల్లి ప్రభుత్వ ఎంపీపీ స్కూల్ విద్యా కమీటీ చైర్మెన్ గా సంద్రపాటి బాబు .. వైస్ చైర్మన్ గా భవనాశి జ్యోతి ( పెద్ద ఇస్సాకు) ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ పాలెం నాయకులు, కార్యకర్తలు తుడిమెళ్ల బాదరయ్య, యేసపోగు చిన్ని భవనాశి రామకోటయ్య, తుడిమెళ్ల మోషే, తుడిమెళ్ల ఆశీ, తుడిమెళ్ల భూడిదయ్య, కోట కోటేష్, తుడిమెళ్ల మరియబాబు,కవలకుంట్ల ఆవులయ్య, కవలకుంట్ల గురవయ్య, కవలకుంట్ల అమోష్, కవలకుంట్ల కోటయ్య, తుడిమెళ్ల దావీదు, తుడిమెళ్ల పేతురు, సంద్రపాటి నాగేశ్వరావు భవనాసి ఏసుబాబు, తుడిమెళ్ల చిన్న డేనియల్, తుడిమెళ్ల అంకయ్య,తుడిమెళ్ల నడిపయ్య, తుడిమెళ్ల కమలబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రతిష్ట మహెూత్సవం









అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామంలో శ్రీ విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ, ధ్వజ స్తంభం, సహిత శిఖర, నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేదపండితులతో ఘనంగా నిర్వహించారు.ప్రతిష్టా మహెూత్సవంలో గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలశపూజ, హెూమం,నవగ్రహ హెూమం, పూర్ణాహుతి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి , మాజీ జెడ్పిటిసి రంగారెడ్డి , బట్టగిరి శివారెడ్డి ,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఆలయ అభివృద్ధి కమిటీ, ఆలయ ధర్మకర్తలు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## కార్పొరేటర్ల చేతుల నుండి వ్యవసాయ రంగాన్ని రక్షించాలి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: దేశ సంపదను లూఠీ చేస్తున్న కార్పోరేట్ లను బహిష్కరించి, కార్పొరేట్ల చేతులు నుంచి వ్యవసాయ రంగాన్ని కాపాడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ అన్నారు. రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని సీపీఐ కార్యాలయం ముందు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడి ప్రధానిగా కేంద్రంలో బి.జె.పి. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గౌతమ్ ఆదాని, అంబాని సోదరులు, వేదాంత అనిల్ అగర్వాల్ మున్నగు కార్పొరేట్లకు వివిధ రూపాలలో వారికి లబ్ధిచేకూర్చే విధానాలు అమలు చేయబడుతున్నాయన్నారు. సామాన్య ప్రజల పైన పన్నుల భారాన్ని పెంచివేస్తూ, కార్పోరేట్ల పైన సంపద పన్ను రద్దు చేయటమేకాక, కార్పోరేట్ ట్యాక్స్ 30 శాతం నుండి 20 శాతం తగ్గించడం వల్ల కేంద్రానికి ఏటా సుమారు రూ.1.45 లక్షల కోట్ల ఆదాయం తగ్గుతుందన్నారు. వివిధ రంగాల కార్పొరేట్ కంపెనీలు రైతుల పంటలకు తాము ఇచ్చిందే బిక్షలా ఉందన్నారు. దేశం మొత్తంగా దానివల్ల రైతు కనీసంగా రెండున్నర లక్షల కోట్ల రూపాయలు సంవత్సరానికి నష్టపోతున్నారని ఆయన అన్నారు. పంటలు గిట్టుబాటు గాక రైతులు ఆత్మహత్యలు పాలవుతున్నారని అన్నారు. బిజెపి విధానాలతో వ్యవసాయం ద్వారా రైతులకు రెట్టింపు ఆదాయం రాలేదని ప్రజలకు అర్థమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీఎచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య, రైతు సంఘం నాయకులు మొగిలి వెంకటేశ్వర్లు, బి లక్ష్మయ్య, జి వెంకటేశ్వర్లు, యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గర్భవతులకు రక్త పరీక్షలు




అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షా అభియాన్ ఆధ్వర్యంలో 54 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు, స్కానింగ్, రక్త, మూత్ర పరీక్షలు చేయడం జరిగిందని ప్రభుత్వ ఏరియా సూపరింటెంట్ డాక్టర్ సూరిబాబు తెలిపారు.వారికి ప్రత్యేకంగా ప్రతి నెల 9వ తేదీన పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు రిక్రియేషన్ క్లబ్ వారితో పాటు దాదాపు 80 మందికి మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. గిద్దలూరు చుట్టుపక్కల ఉన్న గర్భిణీ స్త్రీలు ఇటువంటి సౌకర్యాల్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డా. సూరి బాబు తెలిపారు.

# జిల్లాలో పలువురు ఎస్సై లు బదిలీ

## జిల్లా యస్.పి.జి.కృష్ణకాంత్

అగ్ని న్యూస్,నెల్లూరు:జిల్లా వ్యాప్తంగా పలువురు ఎస్సై లు బదిలీ అయ్యారు.బదిలీ అయిన ఎస్సై వివరాలు పి ఆది లక్ష్మి,జలదంకి. పి ఎస్ టు దుత్తలూరు పి ఎస్, యం. ఉమా శంకర్ దుత్తలూరు పి ఎస్ టు కనిగిరి పి ఎస్, సి సంతోష్ రెడ్డి,కనిగిరి పి ఎస్ టు వి ఆర్, నెల్లూరు, కే బోజ్యబిటగుంట పి ఎస్ టు కొండాపురం పి ఎస్,బి మహేంద్ర కొండాపురం పి ఎస్ టు వి ఆర్ నెల్లూరు, కే నాగార్జున రెడ్డి సంగం పి ఎస్ టూ ఇందుకూరు పెట,జి.వీరేంద్ర బాబు ఇందుకూరు పెట టు టి పి గూడూరు పి ఎస్, జంపని కుమార్ టి పి గూడూరు పి ఎస్, దగదర్తి పి ఎస్, కేమరియదాసు దగదర్తి పి ఎస్ టు కందుకూరు టౌన్ పి ఎస్, ఏ. ఆనంద భాస్కర్ కందుకూరు టౌన్ పి ఎస్ టు వి ఆర్ నెల్లూరు, బి బాల మహేంద్ర నాయక్ వి వి పాలెం పి ఎస్ టు కందుకూరు రూరల్ పి ఎస్, పి నరేష్ కందుకూరు రూరల్ పి ఎస్ విడవలూరు పి ఎస్, యం. రాజా విడవలూరు పి ఎస్ వి ఆర్ నెల్లూరు, టి. విశ్వంత్ రెడ్డి మర్రిపూడి పి ఎస్ ముతుకురు పి ఎస్, యం శివశంకర రావు నార్త్ ట్రాఫిక్ పి ఎస్ టు రాపూర్ పి ఎస్, జే మాల్యాద్రి రాపూర్ పి ఎస్ టు వి ఆర్ నెల్లూరు,పి శ్రీనివాసులు రెడ్డి అల్లూర్ పి ఎస్ టు ఆత్మకూరు పి ఎస్ ( ఎస్సై), కే ముత్యాలరావు ఆత్మకూరు పిఎస్ ఎస్ఐ టూ వి ఆర్ నెల్లూరు, ఏ సైదులు చిన్న బజార్ పిఎస్ టు ఏ ఎస్ పేట పిఎస్, కే ప్రసాద్ రెడ్డి ఏఎస్పేట పిఎస్ టు వి ఆర్ నెల్లూరు పి అనూష ఎస్ఆర్ పురం పిఎస్ టు సోమశిల పిఎస్, వి సుబ్బారావు సోమశిల పి ఎస్ టు వి ఆర్ నెల్లూరు నకు జిల్లా యస్.పి బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్ సంస్థలను బహిష్కరించాలి




## - రైతు సంఘాల డిమాండ్

అగ్ని న్యూస్,మార్కాపురం: రైతుల సంక్షేమమే తమ సంక్షేమమని పదేపదే వాగ్దానాలు గుమ్మరించే మోడీ ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తుందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వీరారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్ సంస్థలను బహిష్కరించాలని కోరుతూ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కోర్టు సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కె. వీరారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలకు విశిష్టమైన సేవలు అందిస్తూ లక్షల కోట్ల రూపాయలను ఆర్జిస్తున్న బిఎస్ఎన్ఎల్, రైల్వేలు, ఎల్ఐసి, హిందుస్థాన్ పెట్రోల్ కంపెనీ లిమిటెడ్, పౌర విమనయాన శాఖ, హిందుస్థాన్ పెట్రోలియం ఉత్పత్తుల శాఖ తదితర సంస్థలను నష్టాల బాటచూపుతూ కారు చౌకగా అంబానీ, ఆధానీ లకు కట్టబెడుతూ మోడీ ప్రభుత్వం జాతి సంపదను దుర్వినియోగం చేస్తుందని తీవ్రంగా విమర్శించారు.వ్యవసాయం కోసం సామాన్య రైతు బ్యాంకులో రుణం తీసుకుంటే ప్రతికూల పరిస్థితుల్లో అవి కట్టలేకపోతే నానా హంగామా సృష్టించి భయభ్రాంతులకు గురిచేసే బ్యాంకు అధికారులు మరోవైపు లక్షల కోట్ల రూపాయలు రుణాలు తీసుకొని దేశ సరిహద్దులు దాటి పారిపోతున్న కూడా ప్రేక్షక పాత్ర వహిస్తున్న మోడీ ప్రభుత్వం తీరును దుయ్యబట్టారు.దేశంలో 29,53,93,001 చిరు వ్యాపారులు ఉండగా వీరంతా కలిసి కేవలం రూ 13,44,984 కోట్ల రుణం తీసుకోగా అదే 16,892 మంది పారిశ్రామిక వేత్తల ఖాతాలకు రూ 46,55, 618 కోట్లను ఋణాలుగా మంజూరు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.తమ భద్రత కోసం సామాన్య ప్రజలు రాత్రింబగళ్లు కష్టపడి బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకున్న డబ్బులను లూటీ చేసే పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టే అధికారం వీళ్లకు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో రూ 14.56 లక్షల కోట్ల రుణాలను వివిధ పారిశ్రామికవేత్తలకు రైట్ ఆఫ్ చేసిందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి విమర్శించారు.నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక మరోవైపు పంట కోసం తెచ్చినప్పుడు తీర్చలేక అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి తో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు గుమ్మ బాల నాగయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె ఎం.రఫీ ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్ కె ఖాసీం,నియోజకవర్గ ఏపీ రైతు సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు పి వి కొండయ్య,ఏఐటీయూసీ నాయకులు వై వెంకటరెడ్డి, ఎల్లయ్య,సిపిఐ నాయకులు జి కాశయ్య,కెవిపిఎస్ నాయకులు రాజు పలువురు నాయకులు పాల్గొన్నారు.




# పత్తి పంటలో గులాబి రంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు వాడాలి

## - ఏ. ఓ. జవహర్లాల్ నాయక్

అగ్ని న్యూస్, దోర్నాల: మండలం లోని జమ్మిదోర్నాల గ్రామం లో ఆహర, పోషకహర భద్రత, ప్రత్తి పంట పై అవగాహనా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ పత్తి లో సమగ్ర సస్య రక్షణ లో భాగంగా గులాబీ రంగు పురుగు రాకుండా ముందు గా లింగాకర్షక బుట్టలు ఎకరానికి 10 చొప్పున ఏర్పాటు చేయాలనీ, వేపానూనె గింజల కాషాయం, వేప నూనె పంట పై పిచికారీ చేయాలనీ తెలిపారు.అలాగే రైతులు సాగు చేసిన ప్రత్తి పైరు ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు డి. హరిజన నాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth

10 శనివారం , ఆగష్టు 2024

# గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

అగ్ని న్యూస్, ఒంగోలు: గిరిజనుల సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ, సచివాలయాల శాఖ మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయస్వామి పునరుద్ఘాటించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఒంగోలులోని గిరిజన భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అంబేద్కర్, ఇతర గిరిజన స్వాతంత్ర్య పోరాట వీరుల చిత్రపటాలకు పుష్పాంజలిఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పొన్నలూరు, కనిగిరిలో గతంలో తమ ప్రభుత్వం మంజూరు చేసిన గురుకులాల లోని పెండింగ్ పనులను కూడా తమ ప్రభుత్వమే పూర్తి చేసి విద్యార్థులకు త్వరలో అందుబాటులోకి తెస్తుందన్నారు. గిరిజనులలో అక్షరాస్యత పెంచేలా ప్రత్యేక దృష్టి పెడతామని మంత్రి చెప్పారు. ఎస్.సి., ఎస్.టి.లకు గతంలో తమ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను మరింత ప్రయోజనం కల్పిస్తూ పునరుద్ధరిస్తామన్నారు. హాస్టళ్లను గురుకులాలుగా మార్చిన చోట తలెత్తుతున్న పరిపాలనా పరమైన సమస్యలను గిరిజన శాఖా మంత్రితో మాట్లాడి పరిష్కారమయ్యేలా చూస్తామని మంత్రి ప్రకటించారు. ఐటిడిఏ రీజినల్ ఆఫీసును జిల్లాలో ఏర్పాటు చేసేలా కూడా మాట్లాడుతానన్నారు. అన్ని ఎస్.సి.,ఎస్.టి. హాస్టళ్లలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. శ్రీశైలం వెళ్లే మార్గాన్ని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరిస్తామని చెప్పారు. అర్హులైన గిరిజనులకు ఆర్.ఓ.ఎఫ్. ఆర్. పట్టాలు మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. జిల్లాలో గిరిజన మ్యూజియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికి సంబంధించిన అంచనాలను అధికారులు ఇప్పటికే రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఒంగోలులోని గిరిజన భవనానికి ఫర్నిచర్, ఏ.సి.లు, టాయిలెట్ లు పూర్తి స్థాయిలోకి అందుబాటులోనికి తీసుకువస్తామన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు చెప్పారు. అన్ని కులాలు సాధికారత సాధించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని మంత్రి వివరించారు. ఈ క్రమంలోనే డి.ఎస్.సి.కోసం ఎస్.టి. అభ్యర్థులకు ఉచితంగా వసతి, శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకున్నామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజనులందరికీ ఆధార్ కార్డులు ఉండేలా ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గిరిజన యువతకు అవసరమైన శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. 2047 నాటికి జిల్లా సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టామని చెప్పారు. ఈ క్రమంలో గిరిజనులు కూడా అభివృద్ధి ఫలాలు అందుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా స్థాయిలోని సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని, ఇక్కడ పరిష్కరించలేని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఔషధ శిబిరాన్ని మంత్రి, కలెక్టర్ ప్రారంభించారు. యర్రగొండపాలెం, దోర్నాల, పుల్లలచెరువు మండలాల లోని అర్హులైన 383 మంది చెంచులకు ఆర్.ఓ.ఎఫ్. ఆర్. పట్టాలను కూడా వారు ప్రదానం చేశారు
























ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన గిరిజన విద్యార్థులకు డిక్షనరీలు అందించారు. కాగా గిరిజన భవనానికి నాలుగు కూలింగ్ వాటర్ బబుల్స్ను గిరిజన నాయకులు సి.హెచ్. ప్రసాద్ బహూకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి . అర్జున్ నాయక్, డాక్టర్, బాలాజీ నాయక్, ఎస్.సి., ఎస్.టి., జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పి.లక్ష్మయ్య, గిరిజన సంఘాల నాయకులు పేరం సత్యనారాయణ, మాల్యాద్రి, సైదా నాయక్, మోగన్న, స్థానిక కార్పొరేటర్ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణానికి అధిక ప్రాధాన్యత - జిల్లా కలెక్టర్ అన్సారియా



అగ్ని న్యూస్,మార్కాపురం:

రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. జిల్లాలోనూ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించాలని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె హౌసింగ్, ఆర్.డబ్ల్యు.ఎస్., డి.ఆర్.డి.ఏ., మెప్మా, డ్వామా, జడ్పీ ఉన్నతాధికారులతో ప్రకాశం భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహ నిర్మాణానికి అవసరమైన ఇసుక, తదితర మెటీరియల్, ఆర్థికపరమైన అంశాలలో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎం.పి.డి.ఓ.లు, తహసీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్లు లేఔట్లకు స్పెషల్ ఆఫీసర్లుగా ఉండి ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. ప్రతివారం జిల్లా స్థాయిలో తాను కూడా పురోగతిని సమీక్షిస్తానని తెలిపారు. స్థల, ఆర్థిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ దిశగా మండలాల వారీగా పరిస్థితిని ఆమె సమీక్షించారు. ఇళ్ల లబ్దిదారులలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఉంటే వారికి రావలసిన ఆర్థిక సహాయాన్ని బ్యాంకులు త్వరగా మంజూరు చేసేలా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వంద రోజులలో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించిన ఇళ్లు కచ్చితంగా పూర్తయ్యేలా చూడాలని, ఈ దిశగా క్షేత్ర స్థాయి అధికారులు ప్రతి రోజూ పర్యటిస్తూ పర్యవేక్షించాలని ఆమె దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో హౌసింగ్ పి.డి. ఈ. పేరయ్య, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్ధన్ అలీ, డి.ఆర్.డి.ఏ.పి.డి. వసుంధర, మెప్మా పి.డి. రవికుమార్, డ్వామా ఏ.పి.డి. వందర్ మాన్, జడ్.పి. డిప్యూటీ సి.ఈ.ఓ. హనుమంతరావు, హౌసింగ్ ఈ.ఈ.లు శ్రీనివాస ప్రసాద్, ధశరధ శర్మ, డి.ఈ.ఈ.లు, ఏ.ఈ.ఈ.లు ఇతర అధికారులు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)